ఆంధ్ర పత్రిక
సారస్వతానుబంధం

1957 సం॥ సెప్టెంబరు 29 వ తేదీ ఆదివారం

ఒకటో రంగం

తెల్లారకట్ట మూడు గంటలు.

ఒక స్త్రీలఆశ్రమంలో గంభీరమైన ఆలయం. ఆలయంలో రెండుపక్కలా విగ్రహాల వరసలు.

అమ్మవారి గర్భాలయంలో అందమైన దేవీ విగ్రహం. నిలువెత్తు నగలతో దీపాలతో, అలంకారంచేసివుంది. ఆమెకి రాత్రి చేసిన పూజల పుష్పాలూ కుంకుమ పుష్పహారాలూ అట్లానే ఉన్నాయి. అమ్మలో పెద్ద జ్యోతి వెలుగుతోంది.

దేవి పాదాలపైన పడి, రెండు చేతులతో ఆమెకాళ్ళనే కౌగిలించుకుని కూర్చొనుంటోంది జ్యోతి. దేవికళ్ళు ఎంతో దయగా చూస్తున్నాయి జ్యోతి వంక.

ఇంకెవరూ లేరు ఆలయంలో. జ్యోతి, దేవి.

ఉదయం కాక పూర్వమే వొస్తున్నాడతను. వొస్తానన్నాడు. మాట తప్పడు. వొస్తావుంటాడు.

విడవని బంధంలో పడిపోతున్నాను, తల్లీ!

ఏది ధర్మం! ఈనిముషాన నా ధర్మ మేది? ఏం చెప్పను అతనితో? ఎవరికి నేను సర్వస్వమో, ఎవరికి నా పలుకు సర్వైశ్వర్యమో, అతనితో ఏం చెప్పమంటావు? నా నోటి నించి ఏం మాట వొస్తుందో నన్నట్టు, వొణుకుతున్న చేతులతో నామొహంలోకి చూస్తాడు. ఏం చెప్పమంటావు అతనికి?

నేనీ ఆశ్రయంలో నీ నీడలోచేరినప్పుడు, ఏ మొరగని చిన్నపిల్లని. ఎంతో స్వేచ్ఛగా, హాయిగా చెలులతో కలిసి పని చేసేదాన్ని. ఎంతో పంతో కుంగా ఆడుకునేదాన్ని.

అతను కనపడ్డాడు. ఆనాటినించి నాలో నా కలినిగాని సుమతి నన్నుమాయచేసింది. నా శాంతి నా విలాసం, అన్నీ మాయమై, నా గుండెలపైన పెద్ద మధురమైన బరువు ఏర్పడింది.

ఎవరి వడగను నిన్నుగాక! ఎవరి వడగడానికి సిగ్గు, భయం.

అతను రాజాధిరాజు-నేను బీదరుసి కన్యను. నాకై అతని కాంక్షా! అందరు నాకన్యలు, కళ్ళెలు, దాసీజనం, అందర్నీ కాదని, నన్ను మరవలేక, నాకై ఇంతకాలంనించి పడగాపులుపడుతూ వున్నాడంటే! - నువ్వు చూస్తూనే వున్నావు కదా!

నా జీవితి మంతా నీ కర్పించి నన్ను నీకుతో ప్రవేశించా నీ ఆలయంలో.

ఏది ధర్మం దేవీ? నీ సేవా? ధర్మ క్షేమం! ఏది నా ధర్మం ఇప్పుడు?

ఈశ్వరీ, ఒక విన్నపం నీ పూర్వ ధర్మకళోమరుమైనతప్పు చేసినదానిని నేను నీ పూర్వ క్షేమాన్ని వెనుకనుంచు.

నీ హృదయం నుంచి నన్ను తీసుకొంటానికి నా మనస్సు కాలాలూ తిలకించలేదు. నువ్వు నన్ను నీ వుంటానికి నా మనసు కల్యాణీ, ఎట్లా కదలనమ్మా నీ నించి!

(తలుపు కొట్టిన చప్పుడు)

వొచ్చాడు...ఏం చెయ్యను తల్లీ! నన్నేం చెయ్యమని ఆజ్ఞ!

తలుపు తీశానా, అతని ముఖం చూశానా నేనింక నిలవలేను. నువ్వు వొద్దని ఆజ్ఞాపించినా, ఆగలేను.

(తిరిగి తలుపు తడుతున్నారు. తడబడుతున్న అడుగులతో జ్యోతి వెళ్ళి గడియ లాగుతోంది. తలుపుతోసుకుని లోపలికివచ్చాడు విశ్వావసుడు. ఒచ్చి జ్యోతి ని కౌగలించుకోబోయినాడు. జ్యోతి దూరంగా జరిగింది. తన చేతి కందిన ఆమె పమిటచెరుగును నుద్దు పెట్టనున్నాడు భక్తిగా.)

వి: ఒస్తున్నావా! రా నిశ్చయించుకున్నావుకదూ! ఏమిటి? ఇంకా సందేహంతో చూస్తావు?

(జ్యోతి మాట్లాడబోతోంది. అతను వినిపించుకోడు)

చూడుబైటికి తలుపులోంచి. మన కోసం ఎట్లా తొంగి చూస్తున్నాయో నక్షత్రాలు. ఆ చలువలో అమృత మూడు.

ఎందుకంటే, మన దాంపత్యం, నా వాంఛా నీ అంగీకారంమాత్రమే అనుకోకు. లోకకల్యాణప్రదమైన ప్రణయ జ్యోతి వెలగబోతోంది. రెండుతుణాలు దిక్కుల్ని వెలిగిస్తే ఆకాశాన జారే మహా తేజస్సువలె, ఈ అనంతకాలంలో కొన్ని దీర్ఘక్షణాలు మన ప్రణయకాంతి సమస్త హృదయాల్ని వెలిగించి పావనం చెయ్యబోతోంది. నీ మృదుపాదాలు తాకిన ప్రతి నిమిషం వెంటా, బంగారునీరు ధారగా నిలవబోతోంది ఈ కాల ప్రవాహంలో. నక్షత్రాలమధ్య పరుచుకున్న నీ మధుర మూర్ధంవలె, ఈ ఆలయ ప్రాకారాల మధ్య ఏకాగ్రంగా వెలిగే ఈ జ్యోతి, ప్రపంచాన్ని వెలిగించబోతోంది.

ఏమిటి ఇంకా సందేహం? నిన్ను పోనీను. నా ఆలింగనంనించి నిన్ను తప్పించుకోనీను. ఈ హృదయం పొరబాటు పెరగదు. ఇంక యీ ఆలయ దీపాలనీడల్లో మాయంకానీను నిన్ను. నీవు నా పాక్కు. నా ప్రజలపాక్కు. నిన్ను లోకనిందనిరాకరించడానికి దేవికైనా అధికారంలేదు. నీవు నా జీవనరాగం. అమూల్యమైన నీ నవయౌవనాన్ని ఎన్నో సంవత్సరాలు ఇచ్చేశావు దేవిపాదచ్ఛాయలకి. ఇంక ఆమెకంటి వెలుగులోకి రా.

(ఆమెని కౌగలించుకున్నాడు. ఆమె అతన్ని గట్టిగా తోసేసింది.)

(రేపటి చూడుడు)

శ్రీ వాగీశ్వరీ స్తుతిః

శ్రీ కన్నాజోస్యుల లక్ష్మణస్వామి

౧

హృద్యత్పద్యశతేన తే గుణనుతిం
కర్తుం ప్రవర్తామహే
వాచాం దేవి! సదాసుధారసముచాం
వాచాం చయం దేహినః
శ్రీఘ్రం; కింతు మదీయవక్త్రకమలా
న్నిర్యాయ సారస్వతం
పద్యానాం సుహృదా మతీవ హృదయా
నందం కరోతు స్వయమ్.

౨

పాండిత్యం నహి పాణినీయ మతమ
ప్యాలోకితం నో మనాక్
కన్యా సత్కవితాపి, భూషణయుతా
ధీరా నలబ్ధా మయా
లాలిత్యం వచసాం చ నాస్తి రచనా
స్వంభోజ జాతప్రియే!
క్వాహం మందమతిః! క్వతే గుణతతిః!
క్వ స్తోత్రకృత్పద్ధతిః!

3

ఉద్యత్తీక్ష్ణ మరీచిరోచి రుదిత
ప్రాబోధినీ పద్మినీ
యద్వన్నూత్న వికాస మేతి సుమితా
ప్యాహ్లాతి శీఘ్రం ఫలం
అక్షీణాక్షికటాక్షవీక్షణ సుధా
పూరప్రసారేణ తే
తద్వన్నాద్యశ సత్కవీంద్ర కవితా
వల్లీ మతల్లి ముహుః;

౪

విపంచీ నిక్వాణే మధుమధుర గానామృతరసం
మిళిత్వా వాద్యేన శ్రుతిసుభగమనూనం రసవతాం
మనః ప్రాపంచం తన్మయమివ యథాగాయకమణిః
తనోత్యస్మాకం హేజనని! రసపుష్టిం కురు హృది;

—'వాగీశ్వరీస్తుతి' నుండి.

దేవీ కన్యాకుమారి.

మహిషాసురమర్దని — బేలూరు.

శ్రీ దేవీ సరస్వతీపూజాతత్త్వము

శ్రీ ఈశ్వరసత్యనారాయణశర్మ

సర్వశక్తిసంపుటము పరమేశ్వరుడొక్కడే. ఆ శక్తిసంపుటమునకు బహుత్వ పరిణామ సంకల్పము కలుగగానే యది మాతృత్వమునొంది మాయ-అమ్మ యనబడును. ఈ సర్వశక్తిని, ఆయ్యయని పూజించువారు కొందఱు. అమ్మయని పూజించువారు కొందఱు. ఆతనిని దేవ్యఱు పసుపయములందు, దేవ్యఱు రూపములతో వర్ణించుచున్నారు. ఏమన — పరివర్తన ప్రియత్వమే (మార్పునందలి యిష్టమే) [illegible] లను. తెలిసియో తెలియకో, యెల్లప్పుడు మార్పునే కోరుచుందును. దాని ఫలముగా, క్షణ యాంతర బాహ్యప్రకృతి సదా పరివర్తితమగును. కనుక మన ప్రియతమ ప్రాణదేవత, యెల్లప్పుడు నేకరూపుడే యయ్యును, మన ప్రీతికొఱకు, దేవ్యేఱు సమయములం దాతఁడు దేవ్యేఱుభావములతో నాత్మస్వరూపమును వెలయించుచుండును. దీనిచే లోపలనే కానీ, వెలుపలనే కానీ, యీదేవనొకవిధమైన విశేష పరివర్తనమగునపుడే, యీదే నొక పూజాదివైదికధర్మవిధానము ప్రవర్తిల్లుట కనుచున్నాము. ఈ విధానములు సత్యద్రష్టలైన మహామునులు, సూక్ష్మాతిసూక్ష్మముగా విమర్శించి లోకకల్యాణమునకై ప్రవర్తింపఁజేసినవే; కనుక, వానికిందలగొన్గి యిట్టి కఠోర కలియుగమందును జీవులు ఋషి శాసనములను బొత్తిగా నుల్లంఘింపలేక యనుసరించుచున్నారు. ఈ పూజాదివైదికధర్మ శాసనములు భేదప్రమాదదూషితములైన యల్పజ్ఞ మనిష్కములనుండి పుట్టినవికావు. సర్వజ్ఞులైన యార్యఋషులు జగత్కల్యాణమునకై చేసిన శాస్త్రీయ విధినిషేధములు, ప్రత్యక్ష వైజ్ఞానికయుక్తిసిద్ధములై సత్యమందే ప్రవర్తితములై, సత్యమందే ప్రతిష్ఠితములైనవి.

"గౌరవితప్రీతిహేతుఃక్రియాపూజా." మనుష్యత్వి లాభము గల్గినందులకు, మనకు గౌరవితవస్తువు పరమాత్మయే. గౌరవిత పూజ వలనఁ బూజ్యుల గౌరవము హెచ్చుదు. గౌరవితవస్తు గుణధర్మము లలవడి యహంకారమడఁగి పూజకుఁజే సేలాఁడును. ఇది దేవదేవీపూజ మాటయే. ఏ మాసమున, ఏ పక్షమున, ఏ తిథియందు, ఏ సమయమున, ఏ పూజావిధానములను వేదాదిశాస్త్రము లుపదేశించినవో, యటి కాలముయొక్క ప్రకటాదిర్భావానుభవమును, మన లోమ వెలిని జేయఁగల్గునపుడే మనజూ కాపూజ కర్హిగాఁ గలుగును.

కాలము అఖండము, ఏకము, నిత్యస్థిరమైనను క్రియచేత నది పరిచ్ఛిన్నమైనది. సూర్యచంద్రులే కాలముయొక్క మొదటి పరిచ్ఛేదకులు. అఖండమైన కాలము, సూర్యచంద్రుల చేతనే ఖండితమైనట్లు తోఁచును. వారక, తిథి, పక్షము, మాసము, ఋతువు, అయనము, సంవత్సరము మున్నగు మాటలు, పరిచ్ఛిన్నమైనయా కాలమును దెలుపునవియే. వలువలి సూర్యచంద్రులే, లోపలి ప్రాణమునో రూపములుగా నిలయుచున్నారు. ఉపనిషత్తులలో, నీ యిరువురను "ప్రాణరయి" నామములతోఁ బరిచితులు. మఱి కొన్ని చోటులు, నీయిరువురే క్రమముగా "పితృశక్తి-మాతృశక్తి" యని నిర్దేశింపఁబడిరి. మనుష్యప్రాణాలు, — కేవలప్రాణాలే యగుచేల? స్థావరజంగమాత్మకము సర్వము సూర్యచంద్రాత్మకమే. పితృశక్తి-మాతృశక్తి స్వయాపమే. శబ్దులు వృత్తి నియమముచే హెచ్చుగా కరవిదమయినందే, చంద్రుని (రయి-మాతృశక్తి) ప్రభావము తగ్గుచుండును. మఱియు ఋతువిశేషమందు మాసవిశేషమందును, పక్షవిశేషమందు, తిథివిశేషమందు, సరిగా దీని విపరీతభావము కావచ్చును. అనఁగా-ఆ సమయమందు మనః ప్రభావ మధికమగునను. ప్రాణప్రభావము తఱుఁగును. సాధారణముగా మనము, ఉత్తరాయణమందు సూర్యుని (ప్రాణము) ప్రభావ మధికమగుటయు, దక్షిణాయనమందు చంద్రస్వభావమగుటయుఁ గనుచున్నాము. శుక్లపక్షమునఁ జంద్రునిప్రభావ మధికమగుటయు, కృష్ణపక్షమునఁ దఱుఁగుటయుఁ గనుచున్నాము. తిథులయందును, కృష్ణాష్టమి మొదలు పక్షాష్టమి పర్యంతము చంద్రుఁడు క్షీణుఁడైయుండును, గావున మనఃశక్తియును దానినిబట్టి మాడ క్షీణమగును. ఈవిధము, కేవల మాసపక్ష తిథులందే కాదు. ప్రత్యేకము సహోరాత్రములందును, సామయికముగా నొకశక్తి పెరుగుటయు రెండవది తఱుఁగుటయు సంభవించుచుండును. సర్వోదయశాస్త్రము నెఱిఁగినవారు మన శ్వాసప్రశ్వాసముల క్రియ, యీ శక్తులతో రెండున్నర గంటల కొకసారి మారుచుండునని యెఱుఁగుదురు. ఇడా (చంద్ర) నాడియందు శ్వాసము ప్రవహించునపుడు, మనఃప్రభావము (రయి-మాతృశక్తి) అధికమగును. ఇటులే, పింగళా (సూర్య) నాడియందు శ్వాసము నడుచునపుడు ప్రాణప్రభావము (పితృశక్తి) అధికమగుట తెలియును. ప్రతియామార్థమందును (అరజాములో) లోన వెలిని సూక్ష్మముగా నిట్టి పరివర్తనము కవఁబడుచుండఁగా మాసపక్ష తిథివిశేషములందు నొక విశేషపరివర్తన మగుచుండునని వేఱె చెప్పనేల?

బాహ్యప్రకృతి పరివర్తనముతోనే, మన యంతఃప్రకృతి పరివర్తనము పైతేము, వ్యక్తిభేదము మనుజుల ఇంతియో యంతియా, యగుచుండునటట, కొంత యనతిదూరమునుండి యనుసంధానించువారలే గుర్తింపగలరు. అమావాస్యాపూర్ణిమలందును, వాని సమీపతిథులందును, అంతఃప్రకృతి పరివర్తనము నింతో యంతో ఎల్లరు గుర్తించుచునే యుందురు. తత్త్వములవైపు మాచుచుంటయినను, గ్రీష్మకాలమందు తేజస్తత్త్వముయొక్కయు, వర్షాకాలమందు జలతత్త్వముయొక్కయు, శరత్కాలమందు క్షితితత్త్వముయొక్కయు, హేమంతమందు వాయుతత్త్వముయొక్కయు, వసంతమందు వ్యోమతత్త్వముయొక్కయు, ప్రభావము వృద్ధినొందునని చక్కగా దెలియును.

శ్రీ దేవీ (దుర్గా)పూజ

ఇది కరశాఖలము. ఇశాఖలము క్షితి (భూ)తత్త్వము (జడత్వము) తెలినదేమవఁగా, మనుష్యక్షేత్రమందే (దేహమందే) యీ యిరువురి ప్రకట ప్రకాశము కానఁబడు నన్నమాట.

ఈ పితృమాతృశక్తులు, ఒకదాని నొకటి తిరస్కరించుటచే, యొప్పుడును బ్రయత్నించుచుండును, గాఁబట్టి యొకదాని ప్రభావమధికమైనపుడు, రెండవదాని ప్రభావము తగ్గుచుండును. ఋతువిశేషమందును మాసవిశేషమందును, పక్షవిశేషమందు, తిథివిశేషమందు, సరిగా దీని విపరీతభావము కావచ్చును. అనఁగా-ఆ సమయమందు మనఃప్రభావ మధికమగును. ప్రాణప్రభావము తఱుఁగును. సాధారణముగా మనము, ఉత్తరాయణమందు సూర్యుని (ప్రాణము) ప్రభావ మధికమగుటయు, దక్షిణాయనమందు చంద్రస్వభావమగుటయుఁ గనుచున్నాము. శుక్లపక్షమునఁ జంద్రునిప్రభావ మధికమగుటయు, కృష్ణపక్షమునఁ దఱుఁగుటయుఁ గనుచున్నాము. తిథులయందును, కృష్ణాష్టమి మొదలు పక్షాష్టమి పర్యంతము చంద్రుఁడు క్షీణుఁడైయుండును, గావున మనఃశక్తియును దానినిబట్టి మాడ క్షీణమగును. ఈవిధము, కేవల మాసపక్ష తిథులందే కాదు. ప్రత్యేకము సహోరాత్రములందును, సామయికముగా నొకశక్తి పెరుగుటయు రెండవది తఱుఁగుటయు సంభవించుచుండును. సర్వోదయశాస్త్రము నెఱిఁగినవారు మన శ్వాసప్రశ్వాసముల క్రియ, యీ శక్తులతో రెండున్నర గంటల కొకసారి మారుచుండునని యెఱుఁగుదురు. ఇడా (చంద్ర) నాడియందు శ్వాసము ప్రవహించునపుడు, మనఃప్రభావము (రయి-మాతృశక్తి) అధికమగును. ఇటులే, పింగళా (సూర్య) నాడియందు శ్వాసము నడుచునపుడు ప్రాణప్రభావము (పితృశక్తి) అధికమగుట తెలియును. ప్రతియామార్థమందును (అరజాములో) లోన వెలిని సూక్ష్మముగా నిట్టి పరివర్తనము కవఁబడుచుండఁగా మాసపక్ష తిథివిశేషములందు నొక విశేషపరివర్తన మగుచుండునని వేఱె చెప్పనేల?

బాహ్యప్రకృతి పరివర్తనముతోనే, మన యంతఃప్రకృతి పరివర్తనము పైతేము, వ్యక్తిభేదము మనుజుల ఇంతియో యంతియా, యగుచుండునటట, కొంత యనతిదూరమునుండి యనుసంధానించువారలే గుర్తింపగలరు. అమావాస్యాపూర్ణిమలందును, వాని సమీపతిథులందును, అంతఃప్రకృతి పరివర్తనము నింతో యంతో ఎల్లరు గుర్తించుచునే యుందురు. తత్త్వములవైపు మాచుచుంటయినను, గ్రీష్మకాలమందు తేజస్తత్త్వముయొక్కయు, వర్షాకాలమందు జలతత్త్వముయొక్కయు, శరత్కాలమందు క్షితితత్త్వముయొక్కయు, హేమంతమందు వాయుతత్త్వముయొక్కయు, వసంతమందు వ్యోమతత్త్వముయొక్కయు, ప్రభావము వృద్ధినొందునని చక్కగా దెలియును.

శ్రీ దేవీ (దుర్గా)పూజ

ఇది కరశాఖలము. ఇశాఖలము క్షితి (భూ)తత్త్వము (జడత్వము) తత్త్వము వలనిన వాసనాకారమందు మెల్లమెల్లగా జడత్వ మభివ్యక్తమవుది. ఇపుడిది రద్దుతుపునందు, అనగా క్షితితత్త్వము ప్రకటమగునపు డా జడత్వమం పూర్ణమగును. ఇటి నే క్షితి మనుష్యమూర్తుఁడు చైతన్యవత్తయం దుద్బుద్ధుడగుటకై విశేషప్రయత్నము చేయకున్నచో, మరి జడత్వమాహాత్మ్యమునకు లభ్యముగా దొలగదు. బాహ్యజగత్తు నందే యనుమ; అంతరప్రకృతియందే యనుమ; జడత్వ విశేషప్రభావము కానబడునపుడే, యథార్థశక్తిగాఁ జైతన్యవత్తయందుఁ బ్రబుద్ధుడగుటకై ప్రయత్నించుట మనుజునకెంతో ప్రయోజనకారి. కనుక నీ యుద్దేశ్యముతోనే కరశాఖలమందు నానావిధములైన దేవపూజలు చెప్పబడినవి. అందు దేవీపూజయే ప్రధానము.

ఇచట, శ్రీదుర్గా, కాలీ, లక్ష్మి, సరస్వతీ, త్రిపురసుందరీ, తున్నగు నామములతో వెలయు చైతన్యమయి యానందమయి చిచ్ఛక్తియే, అమ్మయే పరమాత్మశక్తియే యుద్దిష్ట. కావున నా యభీష్టనామములతో బూజింపబడునది, బ్రహ్మసమ్మితయు అక్షరయు పరదయు నైన గాయత్రీదేవియే.

ఈ నామముల పదమార్థమును లఘువుగా వివరించుట యప్రాసంగికము కాదు. దుర్గ పదమునకు-దైత్య, మహావిఘ్న-రోగ, శోక, దుఃఖ, నరక, భయసంసారబంధములు అర్థములు. దుర్గ + అ = దుర్గా; తుది అకారము హంత్రీ వాచకము. ఆయన్నిటిని బోగొట్టునది యని యర్థము, ద్ + ఉ + ర్ + గ్ + అ = వీనికి పరుసగా — దైత్య, విఘ్న, రోగ, పాప, భయ, శత్రువులను నశింపజేయునది యని యర్థము. దుఃఖేన గమ్యతే ఇతి దుర్గా. అతి కష్టముచే బొందబడునది దుర్గా. తక్కిన కాల్యాది నామముల వివరణమునకై నా వ్రాసిన "శ్రీ సత్యనారాయణ శర్మ పాదవము" అనెడి గ్రంథమునందు జూడఁదగును.

ఈ పూజాకాలమున మందుగా, బిల్వవృక్షమున దేవీబోధనమనెడి విధానమొకటి జరుపుదురు. బోధనము = మేలుకొలుపు. అమ్మ నిద్రించుచున్నదట. ఇంటిలోనే కాబోలు పూజకై, అమ్మను మేలుకొలుపుటే యీ బోధనోద్దేశము. బిల్వ విశిష్టత యేమనగా — "మహాలక్ష్మీకరాజాతో బిల్వః" శ్రీకరులకును మూలమైన శక్తియే మహాలక్ష్మి. ఆమె కిరణములవలన (తేజస్సువలన) బుట్టినది బిల్వము. కనుకనే శ్రీసూక్తమందు "ఆదిత్యవర్ణే తపసోఽధిజాతో వనస్పతి స్తవ వృక్షోఽథ బిల్వః తస్య ఫలాని తపసానుదంతు మాయా అంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః" అని బిల్వఫలమహిమ సంస్తుతింపఁబడినది. ఈ మంత్రవివరణమును నా "శ్రీసూక్తరహస్యార్థ" మందు వ్రాసితిని. అది యుండనిండు.

(7 వ పుట చూడుడు)

సందర్శన

శ్రీదేవిప్రసన్నం

(రచన పేజీ తరువాయి)

జ్యో: వుంటు, వుండు.

(రహస్యంలాగు) ఇంకా అమ్మఅజ్ఞ కాలేదు

వి: అమ్మ ఎందుకు అంగీకరించదు? (దేవివిగ్రహంముందు నిశ్చలంగా నిలబడి చూస్తోంది) తల్లీ, నీ అనుజ్ఞకాలేదా? సంశయం పడకు. నీ పాదదాసి నా హృదయరాజ్ఞి. నీ పరగణా! హృదయాంతర్యామివి. నీకు తెలీంది ఏముంది? బాలాని ప్రేమ నీకళ్ళ వెలుగేకద! నీవు ప్రేమమూర్తివి. నీ ప్రేమవల్లనే జీవరాసులిట్లా సుఖిస్తున్నాయి. నిలవలేని, అణుచుకోలేని, అప్రతిహతమైన ఈ అనురాగవిలాసమే ఇన్నిబోట్లాడాపాల వ్యక్తమై నాట్యం చేస్తోంది. జననమరణాల మధ్య ప్రతి ప్రియుడు నీ ప్రేమజ్యోతినించేకద తన హృదయదీపాన్ని వెలిగించుకు నేది.

నీనీడకిలుకులు. నా ప్రేమకి ఈమె పొర్కలే మానిక్యం నీకవంగీకారమే బలే, ఈలోకాలకి అర్థంలేదు. మా ఆత్మల్ని ఇట్లా ఏకంచేసి ఎందుకు స్పష్టీజరిగింది? ప్రేమసాఫల్యం నీఅంతర్యం కాకపోతే, ఈజీవులన్నీ అంత ఆనందాన్ని ఎట్లా పొందగలుగుతున్నాయి ప్రేమైక్యంలో!

తల్లీ ఇంక నీ అంగీకారాన్నియ్యి. నిన్ను వొదిలిపోవడమనేది ఎట్లా జరుగుతుంది నీవు లేని స్థలమేది! సంసారంలో లేవా నువ్వు!

ఈ ఆలయంలో నేనా? ఈ సృష్టి మను స్తమూ నీదేకద!

హృదయమర్పించి భర్త ఆలింగనంలో లజ్జతో లీనమయ్యే వనిత చంపలమీద లేచురుపుచాయ,నీపాదాలస్పర్శచే తల్లినించి కడుపునిండ పాలు తాగి ముంగురులలో ఆడుకునే పాపనవ్వు నీఆనందానికి ప్రతిధ్వని. సంసారనిత్యజీవనంలోనిశాంతిపై నిరంతరం నీనేత్రకాంతి.

నీ భక్తిబంధంతో ఏకమై, నీముందు మోకరిల్లే మాధ్యమ పటించు. మాచాంపత్యమే నీపూజగా అంగీకరించి మా జీవితాల్నే నీకు హారాలుగా స్వీకరించు మా సుఖదుఃఖాలు నీకు గంధాక్షతలు. మాశిరసులు రెంటిపైనా నీ పాదపద్మాలుంచవమ్మా, దేవీ ఇంకా నీ ఆజ్ఞ కాలేదా?తిరతరాలుగానీపాదపద్మాల్ని ఆశ్రయించిన మావంశాన్ని ఇంతటితో అంతంచేయకు. ఈ మెలిపెట్ట నాకు స్త్రీ లేదు. నీ అంగీకారాన్నియ్యి.

(దేవిబుజంపైనించి ఆతనిశిరసుపైన పీఠపువ్వు రాలింది. ఆతను సంతోషంతో లేచి నుంచుని, దేవీస్తవం చదువుకున్నాడు).

జ్యోతీ, ఇంకరా.

ఇంకా ఏమిటీ ఆలస్యం? ఆ సందేహం? చూడు. నీకళ్ళకోసమే చెబుతున్నాయి దేవి దివ్యసౌరాలు నీకు ధైర్యమివ్వడానికి. నీకంటినీటిలో ప్రతి అణువును మున్నగునవి సంభవము లెట్టనుకు? అయినను అక్షువు చేయు ఫలు చదివితే ఆ మధ్యపై మరుగు పడుతోంది.'

సువ్వీట్లానుంటుంటే, సరిగా దేవి పల్లే నే కనపడుతున్నాను.

(కోడి కూస్తోంది)

జో: నేను గుడిగంటని ఎప్పుడో కొయించవలసింది. ఉషా స్తోత్రాలకి కోరతుకి సమయం చాటింది.

వెడుతున్నాన్నా? దేవినివొదిలి వెడుతున్నానా? తెల్లవారకముందే తోటలో పూలన్నీ కోసితెచ్చి మాలలు గుచ్చి దేవికి సిద్ధంచేస్తే, అరంగు రంగు పరిమళాల్ని ఆస్వాదించి నన్నుచూసి నయగానవ్వుతుంది దేవి.

నేను వెళ్ళిపోయాక ఇంతశ్రద్ధగా నీకెవరుచేస్తారమ్మా ఈ సేవనంతా? ఎవరుచేసినా జ్యోతిచేసినట్టుంటుందా! జ్యోతి కనపడక బెంగపడకూ...తెల్లారి కళ్ళు తెరిచేవుటికి ఎదురుగా జ్యోతి కనపడక చెబుక్కుంటాయి నీకళ్లు; నాకు తెలుసు. ఎవరోగుచ్చినమాలలు నీకంత ప్రేమాస్పదంగావుంటాయో లేదో,తల్లీ.

నేను తోటలో తమ దగిరికి వెళ్ళగానే, జాజి, మల్లె, కనకాంబరం, సందివరిని, కదంబవృక్షాలన్నీ,తీసుకో. మా పుష్పాలు తీసుకో, మా హారతుల్ని దేవికి అర్పించు' అని ముందుకు అందించి పూలని.

రాత్రి దేవికి చివరి హారతినిచ్చి, అరగింపుచేసి, పవళింపు పాట పాడి, అందరూ వెళ్ళింతరవాత, ఆలయంలో నేనూ దేవీ మాత్రమే-ప్రతిరాత్రి నన్ను తనకి దగ్గిరగా తీసుకుని ప్రేమ బోధిస్తుంది- చీమలయడల, పసులయడల, చెట్లయడల ప్రతిరూపం పనకా లాను నుంచున్నట్టు దర్శనమిచ్చి ప్రతిజీవినీ తనవిగా చూడమని కలలలో చెప్పేది.

ఎట్లావొదలను?

రాత్రి కళ్లు తెరిచినప్పుడల్లా, నా పంటరి బతుకు, నా ఆనే వారులేని నా దౌర్భాగ్యాన్ని తలుచుకుని నేను ఏడ్చినప్పుడల్ల, "ధైర్యంలేదు. నేనున్నానుగా, నిద్రపో పిల్లా!"అని నాకు తోల పొడేది. మధ్యాన్నం అందరూ నిద్ర పోయేప్పుడు నేను తనకి వినిపించిన శరణాగతిని నా కలలో తాను పాడి విశ్వాసాన్నిచ్చేది.

వి- తెల్లారుతోంది-మాదు తూర్పున అరుణజ్యోతి-

జ్యో- అవును. లోకంపైన దేవికళ్లు తెరిచింది.

వెళ్లవారగానే కిచ్చగా కళ్ళు నా చేతు తెలుపాను. కుడివైపు నా చేతుల కొసం వెతుకు లాను. ఏమాత్రం? దేవీ, వాళ్ళు నన్నుచేరుకోను.

వి- అవు కోదు. రా పట్టలు ఇక్కడ వెళ్ళకోయ్యి. వాటితో లోకం లోకి [illegible] నుకుంది?

జ్యో- [illegible] వుంటుంది. వాళ్ళు నన్నుగనవి సంభవము లెట్టనుకు? అయినను అక్షువు చేయు ఫలు చదివితే ఆ మధ్యపై మరుగు పడుతోంది.'

సువ్వీట్లానుంటుంటే, సరిగా దేవి పల్లే నే కనపడుతున్నాను.

(కోడి కూస్తోంది)

జో: నేను గుడిగంటని ఎప్పుడో కొయించవలసింది. ఉషా స్తోత్రాలకి కోరతుకి సమయం చాటింది.

వెడుతున్నాన్నా? దేవినివొదిలి వెడుతున్నానా? తెల్లవారకముందే తోటలో పూలన్నీ కోసితెచ్చి మాలలు గుచ్చి దేవికి సిద్ధంచేస్తే, అరంగు రంగు పరిమళాల్ని ఆస్వాదించి నన్నుచూసి నయగానవ్వుతుంది దేవి.

నేను వెళ్ళిపోయాక ఇంతశ్రద్ధగా నీకెవరుచేస్తారమ్మా ఈ సేవనంతా? ఎవరుచేసినా జ్యోతిచేసినట్టుంటుందా! జ్యోతి కనపడక బెంగపడకూ...తెల్లారి కళ్ళు తెరిచేవుటికి ఎదురుగా జ్యోతి కనపడక చెబుక్కుంటాయి నీకళ్లు; నాకు తెలుసు. ఎవరోగుచ్చినమాలలు నీకంత ప్రేమాస్పదంగావుంటాయో లేదో,తల్లీ.

నేను తోటలో తమ దగిరికి వెళ్ళగానే, జాజి, మల్లె, కనకాంబరం, సందివరిని, కదంబవృక్షాలన్నీ,తీసుకో. మా పుష్పాలు తీసుకో, మా హారతుల్ని దేవికి అర్పించు' అని ముందుకు అందించి పూలని.

రాత్రి దేవికి చివరి హారతినిచ్చి, అరగింపుచేసి, పవళింపు పాట పాడి, అందరూ వెళ్ళింతరవాత, ఆలయంలో నేనూ దేవీ మాత్రమే-ప్రతిరాత్రి నన్ను తనకి దగ్గిరగా తీసుకుని ప్రేమ బోధిస్తుంది- చీమలయడల, పసులయడల, చెట్లయడల ప్రతిరూపం పనకా లాను నుంచున్నట్టు దర్శనమిచ్చి ప్రతిజీవినీ తనవిగా చూడమని కలలలో చెప్పేది.

ఎట్లావొదలను?

రాత్రి కళ్లు తెరిచినప్పుడల్లా, నా పంటరి బతుకు, నా ఆనే వారులేని నా దౌర్భాగ్యాన్ని తలుచుకుని నేను ఏడ్చినప్పుడల్ల, "ధైర్యంలేదు. నేనున్నానుగా, నిద్రపో పిల్లా!"అని నాకు తోల పొడేది. మధ్యాన్నం అందరూ నిద్ర పోయేప్పుడు నేను తనకి వినిపించిన శరణాగతిని నా కలలో తాను పాడి విశ్వాసాన్నిచ్చేది.

వి- తెల్లారుతోంది-మాదు తూర్పున అరుణజ్యోతి-

జ్యో- అవును. లోకంపైన దేవికళ్లు తెరిచింది.

వెళ్లవారగానే కిచ్చగా కళ్ళు నా చేతు తెలుపాను. కుడివైపు నా చేతుల కొసం వెతుకు లాను. ఏమాత్రం? దేవీ, వాళ్ళు నన్నుచేరుకోను.

వి- అవు కోదు. రా పట్టలు ఇక్కడ వెళ్ళకోయ్యి. వాటితో లోకం లోకి [illegible] నుకుంది?

జ్యో- [illegible] వుంటుంది.

వి- ఇవుగో-ఇవి కట్టుకో.

(కైటికి వెడుతున్నాడు.)

జ్యో- ఎంతగా నుండే. దూ-చి వాడో! (బట్ట మార్చుకుంటూ) వెడుతున్నా నమ్మా! దేవీ, నాతో, నా భర్తతో. నా సంసారంలో ఇలవేలుపు పూజ ఆలో నువ్వు వర్ధనమిస్తూ వుంటావుకోదూ?

నా వెంటనంటి వుంటావని చెప్పు. ఒక్కసారి నీ పెదవులు అలకదుల్చు... ఒక్క చిరునవ్వు నియ్యి, నీ దృష్టి ని ఒక్క నిమిషం నాపైపుకి తిప్పు పోనీ. నీవు కరుణామయివి. మా సంబేహాలపై కోర్కెలపై, బాధలపై నీ కన్నీళ్ళు కదమ్మా.

అమ్మా, నేను తిరిగి వొస్తాను. నా ప్రాణాల్ని నీ పాదాలపద్మ తప్ప ఎక్కడా వొదలను. నా ఆశ తీర్చుకోనీ. నా జీవితాన్ని కొద్దికాలం ప్రేమసుధువుతో నింపుకోనీ, నిన్ను సంసారంలో పిల్లల చిరునవ్వుల్లో, రాణీత్వంలో అనుభవించనీ, ఆ అనుభవైశ్వర్యంతో తిరిగి వొస్తాను, అంతా నీ పాదాల ముందు అర్పించడానికి:-

వొస్తానమ్మా, తప్పక వొస్తాను. నా కోపం కాదమ్మా! ఆతను నిలవలేదు నేను లేనిది. ఆతనిపై కనికరంతో నైనా నన్ను పంపు.

నేనువొస్తాను. కాని-

ఇక్కడనించి వెళ్ళినవారిని తిరిగి రానియ్యరేమోనని భయంగా వుంది నాకు.తల్లీ నీదే భారం. నీపాదాలముందు ఇదే నా ప్రమాణం నేను తిరిగివొస్తాను. నీ ఆలయంలో! ప్రదేశాన్నియ్యకపోతే, నీద్వారంముందు పడివుంటాను. నీ పాదాల్ని వొదలను. నువ్వు ఏప్పుడు పిలిస్తే అప్పుడు వొస్తాను.

తల్లీ, నీసేవా, నీపూజా నాకోసమే వుంచు. నేను లేనప్పుడు ఎవరో చేస్తారు నా కన్న అదృష్టవంతులు. కాని వారికే స్థిరంచేసుకోకు నాకు నీపాదాల ముందుస్థానం లేకుండా చెయ్యకు. వెళ్ళిపోతున్నానని కోపంలేదు కాదూ? నీ సంబంధమైన దేమీ ఆనుకి! ప్రపంచంలో! తీసుకునిపోను - ఈ దేహాన్ని తప్ప నామనసుని నీపాదాలకు బంధించి మరిపోతాను. ఈ దీక్షా వస్త్రాన్ని నీ పీఠముందు వొదులుతున్నాను. నీనించి తీసుకున్నదన్ని నీకు తిరిగి అర్పిస్తున్నాను.

ఏమైనాసరే, నేను తిరిగి వొచ్చే వాటికి నాకోసం ఈ సేవను ప్రత్యేకించి వుంచుతానని చెప్పు. పరేనా! సరేనని చెప్పతల్లీ ఒకసారి తలతిప్పు.

వస్తున్నావు. అదుగో నీ చంపని వెలిగిస్తో నీచెదమల చిరునవ్వు. తూర్పున ఎర్రని మబ్బుల్లోంచి అరుణకిళకాన్ని వెలిగించే కాంతిరేఖలుల్లే- చ్చ ఎర్రగాచేస్తో వరమిచ్చింది తల్లి [illegible] నంది. ఇంక నేను నిశ్చింతగావెళ్ళి [illegible] లనేక విధములుగా జేయుదురు. పలు పాత్రల్యనిధీ, సమస్కారం. [illegible] వస్తానమ్మా.

(జ్యోతివెడుతోంది)

రెండోరంగం

జ్యోతి వెళ్ళగానే, దేవి విగ్రహం కదిలి, పీఠంపైనించి దిగి వొచ్చింది. వెంటనే ఆలయం గోడకి తగిలించివున్న తాడు దానంతట అదే కదిలి ఆలయం గంట మోగింది. దీపాలు వాటంతట అవే వెలిగాయి. బుట్టలనిండా పూలమాలలు నిండాయి. గోడలకి వున్న విగ్రహాలు కళ్లుతెరిచి, నమస్కరిస్తోస్తోత్రాలు చదువుతున్నాయి.

దేవి దిగివొచ్చి జ్యోతివొదిలివెళ్లిన దీక్షావస్త్రాలు వంక చూసింది. అవి దేవి వస్త్రాల్ని నగల్ని కప్పుతో ఆమెకి తామే కట్టుకుపోయినాయి. ఆ బట్టలు ధరించడంతో, దేవిరూపం మారి, జ్యోతిరూపం వొచ్చింది ఆమెకి.

ఆలయం బైట ముచ్చివాళ్ళ అలికిడి అవుతోంది. దేవిచిన్నగా పాడుకుంటూ వెళ్ళి బియ్యం బుట్టని తనపక్కకు లాక్కుని నిలుచుంది.

దే: రండి బిడ్డల్లారారండి. అట్లా దూరంగా నుంచున్నారేం? రండి అందరూ రండి. దీనుల్లారా దగ్గిరగా రండి. ఏమిటా సంశయం?

ఒకముసలి ఆతను-నువ్వేనా అమ్మా!

దే: నేనుకాక-

ముసలి ఆతను - అది కాదమ్మా! నీ అంటి అమ్మ-సరిగా నీరూపమే-అయితే మంచి మంచి సరిగపట్టు బట్టలు - రాణులు వేసుకోరూ అలాంటివి- వేసుకుని, రాజుగారి గుర్రంపైన వెళ్లిందమ్మా! నువ్వు వెళ్ళిపోయినావని అనుకుని ఏడుస్తూ వొచ్చాను- చాలా మంది రానేలేదు. ఇంకెందుకుఅక్కడికి పోవడం? అన్నారు.

దే: నేనెక్కడికి వెడతాను. నా ఆలయాన్ని వొదిలి? నాఉనికిమామ్మయ్య.

ఓముసలిమ్మ: అదేనమ్మా వీళ్ళతోనే నన్నది! మనని వొదిలి ఎన్నడూ వెళ్ళిదు తల్లి అని తల్లి పోనే మనకి దిక్కెవరు ఇంక? అన్నాను.

ఇంకోఆతను: కాని అచ్చగా నీపోలికగా ఉందమ్మా! ఆఅమ్మ ఎవరో! కళ్ళ చేశాం. "అమ్మా! అమ్మా! ఎక్కడికి పోతున్నావ్! ఎప్పుడు తిరిగొస్తావ్! అని - ఏడ్చింది. అదిచూసి నువ్వేనను కున్నాం.

దే: రండి మరిచిపొండి ఆసంగతి.

ఒక ముంటిఆతను: సీదగ్గిరిగా నేకొలంటే ఎందుకో భయంగా వుందమ్మా ఇవాళ!

ఒకామె: ఏదో మెరుపో మాకళ్ళలో తగేలుమనిపిస్తోంది నీలోంచి. నువ్వు మామూలు మామ్మవేనా?

ఒక గుడ్డిఆతను: కళ్లు కనపడక పోయినా, ఏదో వెలుగుమాస్తున్నట్లుగా వుంది నాకు.

ఒకముసలిరాడు: నీమాటలు సంగీతంలా నున్నాయి. ఇంకా మాట్లాడు.

ఒక పిచ్చుఆమె: నాకేంటోఅనుకోళ్ళు ఆమ్మే ఇటు పడి-చిపొచ్చిపట్టుంది!

ఒక గూనిమనిషి: నువ్వు తల్లు పుంటే నాగూని సరికాదా!

కుష్ఠు ఆతను: నువ్వుతాకితే నాకుష్ఠు నయంకాదా?

ఇంకోరు: నీకళ్ళుపడితే నాకళ్ళు చూడలేవా—

ఇంకోఅమ్మ: నీ వూపిరి తగిలితే, నాదగ్గ ఎగిరిపోదా—

ఇంకోఆమె: నువ్వు చెయ్యలేని దేముంది?

దేవి: అవును. నేను చెయ్యలేని దేమీ లేదు.

అందరూ: అయితే చెయ్యకేంతల్లీ. మనలచ్చిమ్మ. నీకింత దయేం మాపైన. ఇన్నాళ్ళు చెప్పావేకాదే!

దే: (జాలిగా) నేనియ్యగలను. మీరే తీసుకోలేరు.

చాలామంది: తీసుకోలేకేంఅమ్మా- ఇయ్యి — ఇయ్యి. మనుల్ని బాగు చెయ్యి. పరలోకతీసుకోడానికి మాకేం అభ్యంతరం—

దే: మీరుచేసుకున్న పాపాలే అభ్యంతరం.

ఒకరు: అది నిజం తల్లీ.

ఇంకోరు: ఆ పాపాల్ని తీసెయ్యలేవా?

దే: తీసేస్తే అంతకన్న ఎక్కువ పని చేస్తారమ్మా!

ఇంకోరు: అవుద్రా. తల్లి మన పాపాలుతీసే స్తేమాత్రం మనపాపపుబుద్ధి ఎక్కడపోతుందద్రా!

ఇంకోడు: మా పాపపుబుద్ధిని తీసెయ్యలేవా తల్లీ! నీదాతకాదా! అది

దే: మీరిస్తే తీసుకుంటాను.

ఇంకోరు: ఎట్లా ఇయ్యడం?

దే: అవును. ఇయ్యలేరు. ఇయ్యరు. ఇయ్యగలిగినప్పుడు తీసుకుంటాను.

ఒకరు: మహాబాధగా వుంటుందమ్మా అన్న పూర్తమ్మా!

దే: పూజ చెయ్యండి. పాటలు పాడండి. మీ బాధలు తగ్గుతాయి. మీ దుఃఖాలు పోతాయి. "నువ్వే గతి" అని మొక్కండి.

ఒకరు: అంతేనమ్మా. ఎవరూ చెయ్యనిపాపాలు చేశాం కనకనే ఇంత అవస్థల్లోపడి చస్తున్నాం.

ఒకరు: మాకన్న పాపిష్టులు లేరు లోకంలో—మాకు నువ్వుతప్ప దిక్కు లేదు—

దే: లేశం? డబ్బులో, పదవిలో కళ్లు కప్పినవారు.

ఒకడు: వారికేమమ్మా! కావలసినన్నీ వున్నాయి.

దేవి: వాళ్ళకి దేవి లేదు.

ఇంకోరు: వాళ్ళకి దేవి అనవసరం.

దేవి: అవును. అందుకనే అది నిళ్ళ

ఒకరు: కాని మా బాధలమ్మా, తల్లీ. [illegible] వెళ్ళి, చాముండా పూజ, నవమివాడు పూజ బాధే. నా అనుగ్రహం.

ముసలిడు: (కొంచెంకోపంగా) నువ్వే మా కష్టాలిచ్చేది!

దే: ఊ.

ఒకరు: (ఉగ్రంగా) ఎందుకు?

దే: నీపైని కరుణవల్ల-

ఆతనే: మంచి కరుణే.

దే: మరి నువ్వు శుభమయ్యే బట్టా నాయనా. గట్టిగా తోమంది, పుండు నయమౌతుందా?

ఆతనే: (కోపంగా) అయితే నాకం పుండువుందమ్మా!

కొందరు: నోరుమయ్యరా! నీ ఆగ్రహమే నీ పుండు—ఈపాటి పూరుకో.

దే: మీరిక్కణ్ణించి రోజూ తీసుకు వెళ్ళని బియ్యం కావు. దేవి కరుణ. రండి. పొద్దెక్కుతోంది.

(బియ్యం పంచిపెడుతోంది.)

ఒక ఆతను: చలికి నాకో చొక్కా కావాలి అమ్మా. ఇంటిది నీళ్లాడింనించి ఒక్క గుడ్డముక్క లేదు.

దే: ఇది తీసుకో.

(గాలిలోంచి చీర ఆమె చేతులోకి వొచ్చింది.)

ఆతనే: నాకు చొక్కా ఏదమ్మా!

(అందరూ ఎగపడ్డారు.)

1 అమ్మా నాకో పంచె.

2 నాకో పట్టుచీర.

3 మా అమ్మ లేదనలేదు ఓదుప్పటి.

4 నల్లమందుకో వరహా.

5 నాకో ఆవునిప్పించు అమ్మా, నా దరిద్రం వొదులుతుంది.

దే: చూశారా. అప్పుడే మీకోర్కెలెంతదూరం పోతున్నాయో!

అందుకేగా, మీకింత దరిద్రం!

దారికి లే — అవసరమైనవి, లేనివి. అన్నీ, అన్నీ, ఇంకా ఇంకా అంతు లేకుండా. వీటితో పూపిరాడకుండా, కాంతి కనపడకుండా, దయా జాలీ, కాల్యాలు బయటికి రాకుండా, పోటీ, ద్వేషం, స్వార్థం. ఆశలు—భయాలు- ఏనాటికో ఇప్పట్నించి జాగ్రత్త.

ఈనాడుమీఅవసరాని కిస్తున్న అమ్మ లేపు ఇయ్యదా! అనే విశ్వాసం లేదు కద!

(అందరూ సిగుపడిపోయినారు.)

అందరూ: అపరాధం అమ్మా! అపరాధం.

దే: మనుషులు. పాపం. మనుషులు - వెళ్ళిరండి.

మూడోరంగం-

(దేవిఆలయం లోపలికి రాగానే శ్యామ (పదేళ్ళపిల్ల) పరిగెత్తుకుంటూ వొచ్చింది.)

శ్యా: అక్కా, అక్కా! ఎందుకో నిన్నరాత్రి రాజుగారు వొచ్చారట వూళ్ళోకి. మన ఆశ్రమానికి రానే లేదు. పైగా మన ఆశ్రమం నించి ఎవరో వెళ్ళారుట అయినతో. (దేవివంక చూసి) నీ చీరకి అంత వెలుగేమిటి అక్కా!

దే: ప్రపంచానికి సూర్యోదయ మయింది ఇంకోసారి- ఆకిరణాలే మెరుస్తున్నాయి.

శ్యా: నీ చీరలోంచి కాదు. నీ మొంట్లోంచే వొస్తోంది ఆ వెలుగు.

దే: అవును సూర్యనారాయణు నించి వొచ్చేవెలుగేకాదా ఈ దేహం!

శ్యా: నాకులేదే వెలుగు!

దే: ఆవిషయం నీ హృదయంలో ఏడని విశ్వాసమైతే, నీలోంచీ వొస్తుంది వెలుగు.

శ్యా: ఏవిషయం?

దే: నీ దేహం సూర్యనారాయణుడి వెలుగేనని.

శ్యా: అక్కా...ఇవాళే...ఎవరూ లేవలేదు నిద్ర. ఇంతపొద్దెక్కిందాకా. నువ్వూ గంట ఆలిస్యంగా కొట్టావు... కాత్యాయిని నిన్ను కోపగించుకుంటారులే...

అక్కా! నీ కళ్లల్లో నక్షత్రాలు పెట్టుకున్నావేం?

దే: ఎప్పుడూ జపించేకళ్ళలో [illegible]

ఒకరు: అమ్మ ఏమైనారు? ఇంకోరు తల్లీ, ఇదేమిటి?

కొంప మునిగింది. ఎత్తుకు పోయినారు. దుర్మార్గులు, దోషులు, పాపులు.

ఇంకోరు: ఆలయానికి అపవిత్రం చేశారు.

నగలకోసమే! నగలకోసమైతే, విగ్రహం ముందుకు. నగలు పూడిచారాలేదేమో ఇది నిరీశ్వరుల పని

"పోనీ, అమ్మ కొస్తానందే, ఎట్లా తీసుకుపోతారు?

అమ్మే వెళ్లిపోయిందేమో! ఎందుకు పడుతుందేం?

ఏ భక్తుల్ని అనుగ్రహించడానికో! ఎవరి అవసరం తీర్చడానికో.

ఇంకోరు: మనపైన ఆగ్రహం వొచ్చిందేమో!

ఎందుకు? మనవల్ల ఏం అపరాధం! కా: వుండండి...ఏం చేద్దాం?...

[illegible]

నువ్వు మాట్లాడవేం? నీకేం తెలీదా!

(దేవి మాట్లాడదు)

మాట్లాడదేం? మన మాటలు వినపడు నున్నాయా? ఆ కళ్ళలో పరైన చూపు లేదు. ఏం జరిగింది. పాపం.

దేవి విగ్రహం లేదు. జ్యోతి ఇట్లా కూటలేకుండా చూపులేకుండా అయింది.

ఎవరు ఏం చేశారు, ఈ రాత్రి!

ఈశ్వరీ, ఏమిటీ విపరీతం!

(బిగ్గరగా) జ్యోతీ, జ్యోతీ.

ఏం జరిగిందమ్మా! ఎవరు వొచ్చారు? వింటున్నావా?

(వింటున్నానని తలవూయించింది.)

నీకేమన్నా తెలుసా? ఏం జరిగింది? మాట్లాడగలవా?

(మాట్లాడగలవని తలవూయించింది దేవి.)

ఏమయింది అమ్మవారు? (మాట్లాడలేదు.)

నీకు తెలీకుండా ఏమీ జరిగివుండదు కదా?

ఏమిటా వెలుగు నీ ముఖంలో!—భయమేస్తోంది నిన్ను గట్టిగా ఆడగాలంటే!

ఎవరూ ఆలయంలో! రాలేదా!

(దేవి మాట్లాడలేదు.)

రావడం నువ్వు చూడలేదా?...

పోనీ, దేవివిగ్రహం ఇక్కడలేని సంగతి నీకు తెలుసా?...

(విసుగుగా) ఒక్కపలుకు పలుకుదూ?

జ్యో: ఎక్కడలేదు దేవి?

కా: ఏమాట అది! కనపట్టంలేదా? ఆ పీఠంపైన.

జ్యో: అవును.

కా: ఏమయింది?

జ్యో: కదిలింది.

కా: కదిలి?

జ్యో: ఆలయమంతా వ్యాపించింది.

ఒకరు: అయ్యో! జ్యోతికి మతి చలించిందమ్మా!

కా: తల్లి నెవరు తీసుకుపోయినారు?

జ్యో: తీసుకుపోవడానికి ఎవరికి సామర్థ్యంవుంది?

కా: ఐతే తల్లి ఏదీ?

జ్యో: (ఎంతో దయగల చిరునవ్వుతో) ఇదుగో.

ఒకరు: ఎక్కడ?

జ్యోతి: మీ ఎదటనే.

ఒకరు: మా ఎదటా?

ఇంకోరు: దేవిని తానే అంటోందమ్మా!

జ్యోతి: మీబెవకమీమ్మాచుట్టూ...

ఒకరు: పిచ్చేనమ్మా! ఆకళ్ళు చూడండి.

మన దృష్టిలేదు.

మనపైన ఎంతప్రేమో ఆకళ్ళలో. ఈశ్వరీ, ఎంతపని చేశావమ్మా!

కా: ఏంచేద్దాం?...

జ్యోతీ, సరిగా చెప్పవమ్మా! మన్నేమీఅనను. నీ ముందునుంచోడమే

నేను—నేను—(కన్నీళ్ళతో ఆమె కంఠం పట్టుకుపోయింది.) పదేళ్ల కిందట ఈ పని చేసేదాన్ని...

అందరూ బాపున్నారా? కాత్యాయినీదేవీ, కోళా, ఉదయినీ—

(బాపున్నారని తలవూ-చిందిదేవి.)

మానమా?

దే: లేదు.

కో: నా సంగతి ఎప్పుడన్నా చెప్పకుంటారా?—ఇక్కడ పనులు చేస్తోవుండేదాన్నని!

దే: అవసరంలేదు. నేనున్నానుగా!

జ్యో: నన్ను మరిచేపోయినారా?

దే: లేదు. చాలా జ్ఞాపకం ఇక్కడ అందరికీ నువ్వు. అందుకనే మాట్లాడుకో వలిసిన అవసరంలేదు.

జ్యో: అంటే—

దే: ఒకరు మరిచి పోతేకద, ఇంకోరు జ్ఞాపకం చెయ్యడం!

జ్యో: ఎంత మధురమో నీ వాక్కు! నీ పేరు?

దే: జ్యోతి.

జ్యో: జ్యోతా? నా పేరూ అదే.

దే: అవును.

జ్యో: నీకు తెలుసా? ఎట్లా తెలుసు? నువ్వు ఎవరు? ఎక్కడ నించి వొచ్చావు?

దే: ఎప్పుడూ ఇక్కడే వున్నాను. నన్ను ప్రేమించే ప్రతిహృదయంలోనూ నేను జ్యోతిని.

జ్యో: నన్నెరుగుదువా?

దే: ఎరక్కే మీ. ఎప్పుడూ నా పక్కనే వుండేదానివి. నాపైన నీకు గొప్ప ప్రేమ.

జ్యో: అవును తెలుస్తోంది. నిన్నెప్పుడూ ఎరుగుదును. కాని ఎరగనని పిస్తోంది జ్ఞాపకానికి.

దే: అవును కొన్నేళ్ళు దూరమైనావు. నువ్వు సంసారంలో! వెళ్లావు. అదే నీజ్ఞాపకానికి తెరవేసింది. ఇంక జ్ఞాపకమొస్తుంది నాస్నేహం.

జ్యో: ఎప్పటి నించి చేస్తున్నావు ఈపనులు!

దే: నువ్వు వెళ్ళినప్పటినించి.

జ్యో: ఎంత అదృష్టవంతురాలివి! అక్కడవున్నా నా ప్రాణమంతా ఇక్కడే వుంది. ప్రతి నిమిషమూ ఇక్కడ ఏంజరుగుతోందో నా దృష్టి.

దే: అవును. ఎప్పుడూ నువ్వు ఇక్కడే వున్నావు.

జ్యో: ఇక్కడేవున్నానా? నిజమే! నీ కెట్లా తెలుసు?

దే: నువ్విక్కడే మనులుతున్నావు- నాపనకే వుండేదానివి ప్రతిపనిలో.

జ్యో: నేను ఈపనులు చేసేప్పుడూ నాకట్లానే వుండేది. అప్పుడూ ఎవరో నాపంట వుండేవారు.

దే: ఎప్పుడూ ఒకరే చేసేది. నీ ఆకారం నా ఆకారం నిమిత్తమాత్రం.

జ్యో: ఇన్ని సంవత్సరాలు నువ్వు కాంతంగా ఈఆలయంలో నిలిచిపోయినావు. [illegible] నిన్నూ కదిల్చ లేకపోయిందంటే నీలో ఎంత గొప్ప నిశ్చలత స్థిరమైపోయింది! ఈపల్లే నేనా, పదేళ్లే తప్పైనా నీలో మహత్త్వంగా తేజరిల్లుతోంది. నీ దగ్గిరిగా పరిచయంగా కూచోడమే భయంగా వుంది. దేనితో నివసించి నివసించి, నువ్వే దేవివైనావు, నాకా అదృష్టం లేకపోయింది.

తెల్లారకట్టే స్నానం చేసి పూలు కోసుకు వొస్తావా? ఇంత గంధం నువ్వే తీశావా? ఎంత పరిమితమో! చాలా ఆకర్షకంగా వున్నాయి పువ్వులు. వీటి పేర్లేమిటి? కొత్తి పూలు మొక్కలు తెప్పించి నాటారా ఉద్యానవనంలో! ఇవన్నీ అప్పుడే కోసుకునివొచ్చి మాలలు కట్టేశావు.

నాకోసం చెబుతున్నారా నేను వెళ్ళిన తెల్లారి.

దే: ఎందుకు చెబుతున్నారు? నే నున్నాగా!... నువ్వు ఎందుకువెళ్లావు? నీ పేరు?

జ్యో: సంసారంపైన కాంక్షవల్ల. ప్రేమపిలుపుకి కట్టుబడి.

దే: తృప్తి అయిందా?

జ్యో: అవును. గొప్ప కాలాన్ని అనుభవించాను. నన్ను ఆరాధించే భర్త, పిల్లలు, ప్రజ.

ఈ ఆలయానికి ఇక్కడి బీద ప్రజలకి నేను పంపిన కానుకలు, దేవికి వజ్రాల ఆభరణాలు, అన్నీ ఎరుగుదువుగా!

దే: అవును నా చేతులతోనే స్వీకరించాను: హృదయాని కద్దుకున్నాను.

జ్యో: దేవికి అర్పించావా?

దే: ఊ...ఎందుకు వొచ్చావు?

జ్యో: తిరిగి వొస్తానని దేవికి వాగ్దానం చేసి వెళ్ళాను.

తిరిగి రమ్మని దేవుని ఆజ్ఞ అయింది. ప్రేమని, నా వైభవాన్ని వదలలేక అలసిందాను.

నా సంసారాన్ని తన వొడిలోకి తీసుకుని, నా రాజ్యం పరరాజులకిచ్చి నన్నాశీర్వదించిందేవి.

వొచ్చాను.

వెళ్లేటప్పుడు ప్రార్థించి వెళ్ళాను. నేను తిరిగి వొచ్చినరోజున నా నా సేవ నాకు లభించేట్టు చెయ్యమని.

మరి ఎందుకు పిలిచిందో దేవి. అడిగి వొస్తాను.

దే: పేరే అడగడ మెందుకు? తన సేవకోసం కాకపోతే, ఇంకెందుకు పిలుస్తుంది దేవి?

జ్యో: నువ్వు వున్నావుగా! నే నెందుకు?

దే: నేను నీరాకకోసమే ఎదురు చూస్తున్నాను.

జ్యో: నిజమా? ఎందుకు పిలవాలి? ఎక్కడికి పిలవాలి? నువ్వెవడ తానన్నా వొదలుతానా? నువ్వట్లా కూచుంటే నే ఈ ఆలయం వెలుగుతోందే! పోనీ, నన్ను వుండనీ ఇక్కడ!

దే: నే నెక్కడికి పిలవలేను!

ఇక్కడే వుంటాను.

జ్యో: ఉండి!

దే: ఏంలేదు. వుంటాను.

జ్యో: నిజంగా! నా నేవని నా పని పొదులుతావా? ఎంత త్యాగమూ రేది!

దే: ఇంకోరు నీ స్థానాన్ని తీసుకోకుండానే, నేను చేస్తున్నాను. నిరంతరమైన నీ ప్రార్థనని దేవి విన లేదనుకున్నావా?

జ్యో: (ఆనందబాష్పాలతో దేవుని కౌగిలించుకుంటోంది.)

నిజమేనా? నాకోసమేనా? నేను చెప్తో వుండిపోయినా నా మీద ఎంత ప్రేమా నీకు! నువ్వు వుంటావు కదూ! నువ్వు లేకపోతే [illegible] నేను. దేవిని నాకు వొదిలి విశ్రాంతి తీసుకోమన్నావు. నన్ను మళ్లీ నాకు నేర్పు. ఎంత భయపడ్డాను.! నా దేవిని ఎవరు చేస్తున్నారో! నన్ను తిరిగి రానిస్తారో లేదో, అని, అమ్మకీ, నాన్నకీ తెలుసా, నేను వొస్తానని!

ద